బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ

బాలకిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హన్వాడ, ఫిబ్రవరి 23: మండలంలోని తిరుమలగిరి మాజీ సర్పంచ్ బాలకిష్టయ్య భార్య చెన్నమ్మ వారం కిందట అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అలాగే మాదారం మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు కరుణాకర్‌గౌడ్, మాజీ ఎంపీపీ బాల్‌రాజ్, సింగిల్ విండో చైర్మన్ వెంకటయ్య, ఎస్టీసెల్ మండలా ధ్యక్షుడు హరిచందర్, మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మయ్య, మాజీ సర్పంచ్ చెన్నయ్య, నాయకులు శివకుమార్, జంబులయ్య, రాఘవులు, అనంతరెడ్డి, శ్రీను, శ్రీహరి, కుర్మయ్య, తేజవర్ధన్, మాధవులు తదితరులు పాల్గొన్నారు.

అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లను నిర్మిస్తాం

కాకర్జాలలో సీసీ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 23: అన్ని గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టనున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాకర్జాలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద రూ.15లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాల్లో మట్టిరోడ్లన్నింటినీ సీసీలుగా మారుస్తామన్నారు. మట్టిరోడ్లను సైతం బీటీరోడ్లుగా మార్చేందుకు నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిం చాునని గుర్తుచేశారు. అభివృద్ధి విషయంలో గ్రామస్తులంతా సమిష్టిగా కృషి చేయాలని కోరారు. కార్య క్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ తులసీరా మ్‌నాయక్, నాయకులు వాసు యాదవ్, ఎండీ ఉమర్, ఆంజ నేయులు పాల్గొన్నారు.

ఉచితంగా చికెన్ ఫ్రై, ఉడుకబెట్టిన గుడ్లు పంపిణీ

చికెన్‌ఫ్రై, గుడ్లను ఉచితంగా అందజేస్తున్న వెంకటేశ్వర హాచరీస్ ప్రతినిధులు

జడ్చర్ల, ఫిబ్రవరి 23:కొన్ని రోజులుగా కోళ్లకు బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకు తుండడంతో కోళ్లు వేలాదిగా చని పోతున్నాయి. దాంతో బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకు తుందనే భయంతో ప్రజలు చికెన్ తినడం దాదాపుగా మానుకుంటున్నారు. దీంతో కోళ్ల ఫారాల యజమానులు పూర్తిగా నష్టపోతున్నారు. అయితే డబ్ల్యూహెచ్‌వో ప్రకారం 70డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు వండటంతో బర్డ్‌ఫ్లూ వైరస్ చనిపోతుందని ధ్రువీకరించిందని వెంకటేశ్వర హాజరీస్ వారు ఆదివారం జడ్చర్లలో చికెన్‌ఫ్రై, ఉడుకబెట్టిన గుడ్లను ఉచితంగా ప్రజలు అందజేశారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు చికెన్‌ఫ్రై మేళా నిర్వహిం చాు. గుడ్లు, చికెన్ తినడంతో ఆరోగ్యంగా ఉంటారని ప్రకటిస్తూ చికెన్‌ఫ్రై, గుడ్లను పంపిణీ చేశారు. దారివెంట వెళ్లే వారందరూ చికెన్‌ఫ్రై, ఉడుకబెట్టిన గుడ్లను తిన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర హాచరీస్ ప్రతినిధి వెంకటేశ్ మాట్లాడుతూ.. బర్డ్‌ఫ్లూ వైరస్ భయంతో కనీసం కోడిని కాదుకదా కోడిగుడ్లు కూడా తినడం మానేశారన్నారు. చికెన్ తింటే ఏమ వుతుందోననే అపోహలో ప్రజలు ఉన్నారని.. అయితే చికెన్ గుడ్లు తింటే అలాంటిదేమీ జరగదని నిపుణులు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు.

డిజిటల్ సర్వేకు ఏఈవోలను నియమించాలి

మరికల్, ఫిబ్రవరి 23: కేంద్ర ప్రభుత్వం కొన్ని రాష్ట్రాల్లో పంటల డిజిటల్ సర్వేకు ప్రత్యేకంగా ఏఈవోలను నియమించిందని, తెలంగా ణలో కూడా ప్రత్యేకంగా ఏఈవోలను నియ మిం చాలని పేట జిల్లా ఏఈవోల సంఘం అధ్యక్షుడు పర శురాం డిమాండ్ చేశారు. మండు టెండలో మహిళా ఏఈవోలు పొలాల్లో ఒంటరిగా ఎలా వెళ్తారని విమర్శించారు. ప్రభుత్వం ఏఈవోకు మొబైల్ ఫోన్లను కేటా యిం చాలని పేర్కొన్నారు. ఏఈవోలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నారాయ ణపేట జిల్లా వ్యవ సాయశాఖ అధికారి జాన్‌సు ధాకర్‌కు ఆదివారం వినతిపత్రాన్ని అంద జేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Gudise Raju S/o Hanumappa, age 35 years, Occ: Business, R/o H.No.11-41, SC Colony, Pulimamidi, Village, Utkoor mandal, Narayanapet Dist., **Applicant / Borrower / Prop. Holders** Gudise Hanumanthu S/o Hanumappa, age 40 years, Occ: Business, R/o H.No.11-41, SC Colony, Pulimamidi, Village, Utkoor mandal, Narayanapet Dist., గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.40, admeasuring 222.22 Sq.Yrds out of Sq.No.507/a/a (507P) situated at Jaklair Village shivar of Makthal mandal Narayanapet. which is bounded as under: **East:** 33ft wide road, **West:** Plot no.39, **North:** 33ft wide road, **South:** Plot No.41.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Seenu Naik, S/o Redya Naik, age 32 yeras, Occ: Business, R/o H.No.2-79/1, PC Thanda,Kosgi Mandal Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.21, admeasuring 201.66 Sq.Yrds out of Sy.No. 1709, 1710 situated at Kosgi Village & Mandal, Narayanpet Dist., which is bounded as under: ; **East:** Plot No. 32, **West:** 33 ft wide road, **North:** Plot No. 22, **South:** Plot No. 20.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Ganji Srinivas S/o Lingaiah , age 50 years, Occ: Business, R/o H.No.9-71, Telugu Geri,Kosgi Mandal Narayanpet town& Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.18, admeasuring 159.88 Sq.Yrds.,out of Sy.No. 1734/C^C/2,1734/B^C/2,1734/C^C/3, 1734/A2/2,1734/B^C/3,1734/A2/3 situated at Kosgi Village & mandal, Narayanapet Dist., which is bounded as under; **East:** 20 ft wide road, **West:** Others Land, **North:** Plot No. 17, **South:** Plot No. 19.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు D.Narsa Goud S/o D.Sanjanna , age 42 years, Occ: Business, R/o H.No.3-21, Edavalli Village, Utkoor Mandal Narayanapet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీ కరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరి కైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 3 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.2/A, admeasuring 150.00 Sq.Yrds., out of Sy.No. 35/A/A,35/A/AA,35/AA/A,35/AA/E situated at Chandapur Village, Makthal mandal, Narayanapet Dist., which is bounded as under; **East:** Others Land, **West:** 20 ft road, **North:** Venders Land, **South:** Plot No.3/A.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

ప్రశాంతంగా ముగిసిన గురుకుల ప్రవేశ పరీక్ష

మహబూ బ్‌నగర్ కలెక్టరేట్, ఫిబ్రవరి 23: ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకులాల్లో 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతిలో ప్రవేశాలకు, సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకిగాను ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. మహ బూబ్‌నగర్ జిల్లాలోని బాలానగర్, ఎంజేపీటీబీసీ ధర్మాపూర్, దేవరకద్ర, వేపూర్, హన్వాడ, భూత్పూర్, రాంరెడ్డి గూడెం, నంచర్ల, బాలానగర్, దేవరకద్ర, జడ్చర్ల, ఆర్‌డీసీ పిల్లలమర్రి, టీజీటీడబ్ల్యూర్‌డీసీ తిరుమల హిల్స్, అల్మ ఊా కాలేజ్ క్యాంపస్, టీజీటీడబ్ల్యూర్‌డీసీ జడ్చర్ల, ప్రభుత్వ మోడల్ బేసిక్ ఉన్నత పాఠశాలలో మొత్తం 16 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 6,565 మంది దరఖాస్తు చేసుకోగా.. 6,418 మంది హాజరయ్యారు. 97.76శాతం హాజరు నమో దైందని జిల్లా కోఆర్డి నేటర్ (డీసీవో) వాణిశ్రీ తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

హన్వాడ మండలంలో..

హన్వాడ, ఫిబ్రవరి 23: మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలకు ప్రవేశ పరీక్షలు ఆదివారం మండల కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. 11గంటల నుంచి మధ్యాహ్నం వరకు పరీక్షలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పిల్లల తల్లిదండ్రులు సకాలంలో చేరుకొని పిల్లలను పరీక్షలు రాయించారు. కేంద్రాల వద్ద తల్లిదండ్రులకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పించక పోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచ నీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా చర్యలు చేప ట్టారు. ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలను నియమిం చాు.

182మంది హాజరు

బాలానగర్, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలోని బాలికల గురుకులంలో 5వ తరగతిలో ప్రవేశానికి ఆదివారం నిర్వ హించిన ప్రవేశ పరీక్షకు 182 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ అంజన్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి మండలం నుంచి 188 మంది దరఖాస్తు చేసు కోగా.., ఆదివారం నిర్వహించిన పరీక్షకు 182 మంది హాజరయ్యారని తెలిపారు.

ప్రశాంతంగా ప్రవేశ పరీక్ష

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 23: జిల్లాలోని గురుకుల పాఠశాలలో 5వ తరగతి తోపాటు 6నుంచి 9 తరగ తులలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ఆదివారం నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. ఈ పరీక్ష నిర్వహ ణకు జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 4,100 విద్యార్థులు ఈ పరీక్షకు హాజరవ్వాల్సి ఉండగా 3,986 మంది హాజరయ్యారు. 114 మంది గైర్హాజ రైట్లు గురుకుల పాఠశాలల జిల్లా కో ఆర్డినేటర్ యాదమ్మ తెలిపారు.

జిల్లాకేంద్రంలో ప్రవేశ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ధన్వాడ మండలంలో..

ధన్వాడ, ఫిబ్రవరి 23: మండలంలోని కొండ పుల్ గిరిజన గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన కామన్ గురుకుల ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా నిర్వ హించినట్లు ప్రిన్సిపాల్ రాజారాం తెలిపారు. మొత్తం 836 మంది విద్యార్థుల కుగానూ 812మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని, 24మంది గైర్హాజ రైనట్లు పేర్కొన్నారు.

మరికల్ మండలంలో..

మరికల్, ఫిబ్రవరి 23: గురుకుల ప్రవేశ పరీక్ష ఆదివారం సాంఘీక సంక్షేమ పాఠశాలలో ప్రశాంతగా ముగిసింది. మొత్తం 795 మంది విద్యార్థులకు గాను 773 మంది విద్యార్థులు హాజరైనట్లు ప్రిన్సిపాల్ నాగమణిమాల తెలిపారు. 22మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

హన్వాడలో పరీక్షలు రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

పేటలో పరీక్షను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ శ్రీనివాసులు

మరికల్‌లో పరీక్షలకు హాజరైన విద్యార్థులు

ఎల్‌వోసీ అందజేత

ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ఊట్కూర్, ఫిబ్రవరి 23: ఆపదలో ఉన్న పేదలకు ఎల్‌వోసీ వరమని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. మండలంలోని తిప్రాస్‌పల్లికి చెందిన కృష్ణయ్య కొంతకాలంగా అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందు తున్నాడు. ఆర్థికంగా ఆదు కోవాలని సీఎంఆర్ఎఫ్‌కు దర ఖాస్తు చేస్తున్న ఎమ్మెల్యే చొరవ చూపి రూ.5ఎల్‌వో సీని మంజూరు చేయించి కుటుంబ సభ్యులకు అంద జేశారు. కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ వెంకటేశ్‌గౌడ్, నర్సింహ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

రూర్బన్ మిషన్ పనుల పరిశీలన

మహ్మదాబాద్, ఫిబ్రవరి 23: శ్యాం ప్రసాద్ ముఖర్జి రూర్బన్ మిషన్ నిధుల ద్వారా చేపట్టిన పనులను ఆదివారం కామన్ రివీన్ మిషన్ సభ్యులు పరి శీలించారు. ఈ సందర్భంగా మహ్మదా బాద్‌పాఠశాల డిజిటల్ లైబ్రరీ రూ.2.50లక్షలు, మాడల్ అంగన్‌వాడీ బిల్డింగ్ రూ.13.50 లక్షలతో చేపట్టిన పనులను పరి శీలిం చాు. కార్య క్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎకానామిక్ డిపార్ట్ మెంట్ కాశ్మీర్ యూనివర్శిటి, డాక్టర్ జావిద్ ఇక్బాల్ ఖాన్, వికిస్‌కుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్ సెంటర్ ఫర్ రీసెర్చ్ రూరల్ ఇండస్ట్రియల్ డెవల ప్మెంట్ చండీఘర్, డాక్టర్ అవిజిత్ దాస్ ఐఏఎం కోల్‌కత్తా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ అంగన్‌వాడీ భవనాన్ని పరిశీలిస్తున్న సీఆర్ఎం బృందం

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మే ళనం

మూసా పేట, ఫిబ్రవరి 23: మూసా పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదు వుకున్న పూర్వ విద్యార్థులు మూడు దశా బ్దాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆత్మీయ సమ్మే ళనం నిర్వహిం చాు. ఆ పాఠశాలలో 1994-95 సంవత్సరంలో 10వ తరగతి చదు వుకున్న పూర్వ విద్యార్థులు 30ఏండ్లు ముగిసిన సందర్భంగా మళ్లీ మూసా పేటలోనే ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఒకరి కొకరు పరి చయం చేసుకుంటూ.. ప్రస్తుతం వారి స్థితిగ తులను తెలియ జేసుకున్నారు. నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ సంతో షంగా జరుపుకొన్నారు. అనంతరం సామూహిక భోజనాలు చేశారు. అదేవిధంగా పాఠశాల అభివృద్ధికి, తోటి విద్యార్థులు ఎవరైనా ఆపదలో ఉంటే సాయం చేయాలని నిర్ణయించాకున్నారు.

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మూసాపేటలో పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

'సింథటిక్ కెమికల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలి'

మరికల్, ఫిబ్రవరి 23: మండలంలోని చిత్తనూర్‌లో చిత్తనూర్ ఇథనాల్ కంపెనీలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సింథటిక్ కెమికల్ ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని పాలమూరు అధ్యయన వేదిక నారాయణ పేట జిల్లా కన్వీనర్ వెంకట్రా ములు డిమాండ్ చేశారు. పర్యావరణానికి హాని కలిగించే ఫ్యాక్టరీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ ఈనెల 24న చిన్నచింతకుంట మండల కేంద్రంలో నిర్వ హించే ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా కేవన్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మయ్య మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రతిపక్ష హోదాలో ఉన్న రోజుల్లో కంపెనీ రద్దుకు మద్దతు పలికిన నేటి ఎమ్మెల్యేలు నేడు కంపెనీ గురించి మాట్లాడక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేసులు, పెట్టి జైల్లో ఉంచిన కంపెనీ రద్దుకు పోరాడుతామని హెచ్చరిం చాు. ఎమ్మెల్యేలు ఇచ్చినమాట ప్రకారం వెంటనే కంపెనీ అనుమతుల రద్దుకు ఉద్యమించాలని డిమాండ్ చేశారు. అనంతరం 24న నిర్వ హించే ధర్నా వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్య క్రమంలో సుదర్శన్, చక్రవర్తి, రాంచంద్రయ్య, మల్లేశ్, మధు తదితరులు పాల్గొన్నారు.

వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

ఉరేసుకుని యువతి ఆత్మహత్య

బాలానగర్, ఫిబ్రవరి 23: మండల కేంద్రంలో నివాసముంటున్న సింధు (17)క్షణికావేశంలో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకున్నది. ఎస్సై లెనిన్ కథనం ప్రకారం.. ఫరూ క్‌నగర్ మండలం రామేశ్వరం గ్రామానికి చెందిన కృష్ణయ్య కుటుంబం వడ్డెర పనులు చేసుకుంటూ కొంతకాలంగా బాలానగర్‌లో నివాసముంటున్నారు. కుటుంబ సభ్యులంతా ఆదివారం సమీప బంధువుల ఇంట్లో పెళ్లికి వెళ్లగా ఇంట్లో ఒంటరిగా ఉంటున్న సింధు మధ్యాహ్నం గదిలో ఫ్యానుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. సింధు షాద్‌నగర్‌లోని ఓ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదు వుతున్నది. యువతి తండ్రి కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లెనిన్ తెలిపారు.

రేణివట్లలో వ్యక్తి..

మద్దూర్ (కొత్తపల్లి), ఫిబ్రవరి 23: ఉరేసు కొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై విజయ్ కుమార్ కథనం ప్రకారం.. మండలంలోని రేణివట్లకు చెందిన రాములు (50)నాలుగు రోజుల నుంచి మతిస్థిమితం సరిగ్గా లేక పిచ్చిపిచ్చిగా ప్రవర్తిస్తూ ఈనెల 20న తెల్లవారుజా ము ఇంటినుంచి గట్టిగా అరుస్తూ వెళ్లి పోయాడు. తిరిగి ఇంటికి రాక పోవడంతో భార్య నర్సమ్మ ఫిర్యాదు మేరకు 22వతేదీన కేసు నమోదు చేయగా.. 23న మండలంలోని పెద్దిరిపాడు శివారులోని శివాలయం ఎదుట ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసు కొని మృతిచెందాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలిం చా.. రేణివట్లకు నర్సమ్మను పిలిపిం చా.. తన భర్త రాములుగా గుర్తించింది. రాములు భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నారాయణపేట దవాఖానకు తరలించినట్లు పేర్కొన్నారు. రాములుకు ఐదుగురు సంతానం ఉన్నట్లు తెలిపారు.

క్రీడాకారులకు బహుమతుల ప్రదానం

మక్తల్, ఫిబ్రవరి 23: తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఆదేశాల మేరకు నిర్వహించిన నారాయణపేట జిల్లాస్థాయి మౌంటేన్ సైక్లింగ్ పోటీల్లో విజయం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సత్య సాయి మందిరంలో బహుమతులు అందజేసినట్లు జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం పేర్కొన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులు మార్చి 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ ఆక్సీజన్ పార్క్‌లో నిర్వ హించే రాష్ట్రస్థాయి మట్టిరోడ్డు మౌంటేన్ సైక్లింగ్ పోటీల్లో పాల్గొం టారని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన శ్రావణి, అఖిల, గాయత్రి, గణేశ్, మల్లేశ్వరి, పల్లవి, సాక్షిత, రోహిత్, శివ కుమార్, శ్రీపాద, త్రివేణి, పరశురాం, అనూష, రమేశ్, రాథోడ్, రవి, రాఘవేందర్, కార్తి కేయను అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు రమేశ్‌కుమార్, మీనా కుమారి, గాయత్రి, క్రీడాకారులు, తల్లిదం డ్రులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

కార్మికులను విస్మరించి..కార్పొరేటర్ల లాభానికే బడ్జెట్

మహ బూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 23: ప్రస్తుతం కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మికులను విస్మరించి కార్పొరేటర్లకు లాభం చేకూర్చేలా తయారు చేసిందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి ఆరో పించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన 'కేంద్రం బడ్జెట్ వివిధ రంగాలపై ప్రభావం' అంశంపై సెమినార్ నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా జయలక్ష్మి హాజరై మాట్లా డారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులు, శ్రామికుల వేతనం పెరు గుదల ఎక్కడా కనిపిం చలేదని, క్షేత్ర స్థాయిలో సేవలందించే ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, వీవో ఏలు 12గంటల పనిదినాలపై కార్పొరేటర్లు పదే పదే మాట్లాడు తుడడం సరికాదన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటే.. రోజుకు రూ.178 సరిపో తాయని ప్రధాని మోదీ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ధరల నియంత్రణ పట్టించుకోవడం లేదని, విద్య, వైద్యానికి నిధులు కేటయించలేదని విమర్శిం చాు. రైతులు పండించిన పంటకు ఎమ్మెస్పీ చట్టం తీసుకొచ్చి రైతు ఆత్మహత్యలను ఆపాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీకి నష్టం చేకూర్చేలా బడ్జెట్ ప్రవే శపెట్టిన కేంద్రాన్ని వ్యతిరేకిస్తూ గ్రామ స్థాయి నుంచి పోరాటాలు చేయాలని పిలు పునిచ్చారు. అనంతరం జిల్లా నాయకులు గోపాల్, కురు మూర్తి మాట్లాడుతూ.. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతి రేక మైందని, కార్పొరేట్ శక్తులు అదానీ, అంబానీకి రూ.7 లక్షల కోట్లు కట్టబెట్టి, కార్మికుల పొట్టగొ ట్టేలా బడ్జెట్ ప్రవేశ పెట్టారని విమర్శిం చారు. బీమా రంగంలో వందశాతం ఎఫ్‌డీఐ ఉపసంహరించాలని, ప్రభుత్వ, ప్రైవే టీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించడం ఆపాలని హెచ్చరిం చాు. గ్రామీణ ఉపా ధిహామీ పథకాన్ని 50శాతం కేటా యిం పులు పెంచి, పట్ట ణాలకు వర్తింప జేయాలన్నారు. తెలంగా ణకు తగిన మోతాదుల్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజ్‌కుమార్, చంద్రకాంత్, వీరాంజ నేయులు, సాధన, మహాలక్ష్మి, భాగ్య, భగవంతు, కేశవులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ నాయకురాలు జయలక్ష్మి

కంకర వేశారు.. బీటీ మరిచారు

- బీటీ పనులు పూర్తి కాకపోవడంతో అవస్థలు
- ఏడాది కావస్తున్నా పట్టించుకోని కాంట్రాక్టర్

హన్వాడ, ఫిబ్రవరి 23: మండల కేంద్రం నుంచి టంకర, గుడ్డిమాల్కాపూరం గ్రామాలకు కలుపుతూ బీటీరోడ్డు నిర్మా ణానికి గత ప్రభుత్వం రూ.7కోట్ల నిధులు మంజూరు చేసింది. అలాగే అయో ధ్యనగర్ నుంచి అత్యకుంటతండా వరకు బీటీరోడ్డు కోసం రూ.3కోట్ల 84ల క్షలు మాజీ మంత్రి శ్రీనివా స్‌గౌడ్ సహకారంతో నిధులు మంజూరయ్యాయి. మూడు చోట్ల బీడ్జి పనులు కూడ పూర్తి చేశారు. రోడ్డు వేసేందుకు కంకర పోసి ఏడాది పైగా కావస్తున్నా బీటీ వేయకుండా అలాగే వది లేయడంతో ఆయా గ్రామాలకు వెళ్లే వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ద్విచక్రవాహనాదారులు కిందపడి ప్రమాదాలకు గుర వుతున్నారు. ఎందుకు రోడ్డు వేయడం లేదని ఆయా గ్రామాల ప్రజలు సంబం ధిత కాంట్రాక్టర్‌ను అడిగితే బిల్లులు రాక పోవడంతో రోడ్డు వేయలేకపో తున్నామని సమాధానం చెబుతున్నారని స్థానికులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో కంకరతో ఎన్నో అవస్థలు పడుతున్నామని ఆరో పిస్తున్నారు. రోడ్డు పనులు పూర్తిచేయాలని పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఎలాంటి స్పందన లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్డు పనులు త్వరగా పూర్తి చేయాలని ఆయా గ్రామాల వాహనాదారులు, ప్రజలు కోరుతున్నారు.

హన్వాడ-టంకర దారిలో కంకర వేసి వదిలేసిన రోడ్డు

జనరల్ దవాఖానకు వచ్చి మహిళ అదృశ్యం

జయమ్మ(ఫైల్)

మహ బూ బ్‌నగర్, ఫిబ్రవరి 23: వైద్య సేవల కోసం మహబూబ్‌నగర్ జనరల్ దవాఖానకు వచ్చి ఓ మహిళ అదృశ్య మైన ఘటన చోటుచేసుకుందని టూటౌన్ పోలీస్‌స్టే షన్‌లో బాధితులు ఫిర్యాదు చేశారు. టూటౌన్ సీఐ ఎజాజ్ కథనం ప్రకారం.. పట్టణంలోని గౌడ్స్ కాలనీకి చెందిన జనార్దన్‌గౌడ్ భార్య నాయిని జయమ్మ (45) శనివారం సాయంత్రం 5గంటలకు ఇంటినుంచి ఆరోగ్యం బాగా లేక మహ బూ బ్‌నగర్ జనరల్ దవాఖానకు వచ్చింది. రాత్రి 10గంటలైనా ఇంటికి తిరిగి రాలేదు. చుట్టుపక్కల వాళ్ల దగ్గర ఎక్కడ చూసిన ఆమె ఆచూకీ తెలియలేదు. భర్త టూటౌన్ పోలీస్‌స్టే షన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వైద్య శిబిరం విజయవంతం

మూసా పేట(అడ్డాకుల), ఫిబ్రవరి 2: అడ్డాకులలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంత మైంది. అడ్డాకులకు చెందిన డాక్టర్ జీవీకేఆర్ గౌడ్ ఆధ్వర్యంలో అడ్డాకుల ఎస్‌బీఐ వద్ద నిర్వ హించిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ జెడ్పీటీసీ నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిం చాు. అనంతరం రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లా గౌడ్, మండల కోఆప్షన్ మాజీ సభ్యుడు ఖాజాగోరి, భగవంతు, బొడ్డు రమేశ్, విష్ణువర్ధన్‌రెడ్డి, మహేశ్‌యాదవ్, శ్రీనివాసులు, శ్రీనివాసులు గౌడ్, జహం గీర్ గోరీ, బాబు, కృష్ణయ్య తదతరులు పాల్గొన్నారు.


వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్‌రెడ్డి